**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/150/2018. తేదీ:27-9-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

వ్యవసాయ కార్యకలాపాల్లో డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై పరిశోధనలు, అధ్యాయనం చేయడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం గురువారం బెంగుళూరుకు చెందిన ఏజిస్ డ్రోన్ మ్యాన్ ప్యాక్చరర్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనాభవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు సమక్షంలో రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీర్‌కుమార్, ఏజిస్ డైరెక్టర్ ఎస్.వినోద్‌కుమార్ అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఉపకు లపతి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై ఏజిస్‌తో కలిసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పరిశోధన సంచాలకులు డా॥జగదీశ్వర్‌కు సూచించారు. వరి, మొక్కజొన్న పత్తి పంటలలో పురుగులు, తెగుళ్ళ గుర్తింపు, నివారణకోసం స్ప్రేయింగ్, తెగుళ్ళు, పురుగు మందుల యాజమాన్యం కొసం డ్రోన్ టెక్నాలజీ వినియోగించుకోనున్నట్లు పరిశోధనా సంచాల కులు తెలిపారు. అలాగే వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగానికి సంబంధించి నెల రోజుల వ్యవధి గల సర్టిఫికెట్ కోర్సును అందించేందుకు అవసరమైన పాఠ్యాంశాలను రూపొంది ంచాలని కూడా ఉపకులపతి సూచించారు. దీనివల్ల డ్రోన్ టెక్నాలజీ వినియోగానికి అవ సరమైన నైపుణ్యతతో కూడిన మానవవనరులను అందించవచ్చని అన్నారు. దీనితోపాటు వ్యవ సాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పరిశోధనాస్థానాలన్నింటిని డ్రోన్ టెక్నాలజీతో మ్యాపింగ్ చేయాలని, అలాగే రాజేంద్రనగర్ క్యాంపస్‌నూ కూడా మ్యాపింగ్ చేయాలని ఉపకులపతి సూచించారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డా॥రాజిరెడ్డి, డా॥కె.వి.ఎస్.మీనాకుమారి, డా॥విష్ణువర్థన్‌రెడ్డి, రమేశ్, పాలకమండలి సభ్యురాలు డా॥ఉమాదేవి, స్థానిక ఐ.సి.ఏ.ఆర్ పరిశో ధనా సంస్థల సంచాలకులు డా॥శరత్‌బాబు, డా॥వై.జి.ప్రసాద్, డా॥సైరెడ్డితోపాటు ఏజిస్ సంస్థ సంచాలకులు కొండపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి